విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 01, జనవరి 2023

ఉద్యమ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజా సమస్యల కోసం గళం విప్పే ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి విజయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు పిలుపునిచ్చారు. నంద్యాల సీపీఐ కార్యాలయంలో శనివారం రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు పోతుల నాగరాజును, కత్తి నరసింహ రెడ్డిలను గెలిపించి శాసనమండలికి పంపిద్దామని ఓటర్లకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల కోసం గళం విప్పే ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిల విజయం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సీపీఐ పార్టీ ప్రజా సంఘాల నాయకులకు సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు పరిచయ కార్యక్రమ సాయిబాబానగర్లో ఉన్న సీపీఐ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ పోతుల నాగరాజ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వామపక్ష పార్టీలు తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ కు అన్ని రకాల అవలక్షణాలు ఉన్నాయని, ఏ వ్యవస్థపై ఆయనకు నమ్మకం, గౌరవం లేదన్నారు. ఉద్యోగులను, విద్యార్థులను నిర్బంధిస్తున్నారని,

పోలీసులు వారికే కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. సమాజం కోసం పనిచేసే తనలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు రాధా కృష్ణ, మోట రాముడు, శ్రీనివాసులు, భాస్కర్, ధనుంజయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, ఎఐటియుసి నంద్యాల పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, సీపీఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శిసోమన్న,ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శులు ప్రతాప్,ఎర్రిస్వామి,ఉపాధ్యక్షుడుసురేష్తదితరులు పాల్గొన్నారు.

చంద్రమౌళి రెడ్డి సంతాప సభకు హాజరైన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో, ఐఏఎస్ అధికారి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి గత వారి కిందట గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజ నేయులు, నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ జిల్లా కార్మిక సభ్యుడు,వి.సుంకయ్య,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోట

రాముడు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి. రఘురాంమూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, తదితరులు పారుమంచాల గ్రామానికి చేరుకొని ధర్మారెడ్డిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ముందుగా చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి చిన్న వయసులో గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని వారన్నారు.

టిడిపి కార్యకర్తకు నివాళులు

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని శనివారము సంత

జూటూరు గ్రామంలో టీడీపీ కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం తిరుపాల్ యాదవ్ ఎలగాల ఎర్రన్న, చిన్న పాపయ్య లతో మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరంటూరు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన చేపల పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆయన నివాళులర్పించారు.ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు నందిపాటి నరసిం హారెడ్డి.మల్లేశ్వర్రెడ్డి.బుగ్గ రాముడు.జాకీర్ఖాన్,కృష్ణారెడ్డి,సాయిబాబారెడ్డి, సర్పంచ్ ఎలగాల రామచంద్రుడు పాల్గొన్నారు.

పురపాలక ఆస్తుల అక్రమాలపై కౌన్సిల్లో వాడి వేడి చర్చ

విశాలాంధ్ర - నంద్యాల : నీరు, విద్య, శానిటేషన్, పురపాలక ఆస్తుల

విషయంపై వాడి వేడిగా చర్చ జరిగింది. మున్సిపల్ ఛైర్ పర్సన్ మహబున్నిసా అధ్యక్షతన కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కౌన్సిల్ సాదారణ సమావేశం జరిగింది. మున్సిపల్ హైస్కూల్ లో టీచర్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లను నియమించాలని పలువురు కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకుని వచ్చారు. దేవనగర్ కౌన్సిలర్ నీరు సరఫరా కావడం లేదని అధికారులను నిలదీశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. బాలాజీ కాంప్లెక్స్ పార్క్ జోన్ లో నిర్మించిన భవనంపై వసూల్ రాజా అనే కథనానికి ఇప్పటివరకు ఆ విషయంలో వసూల్ రాజాలు అధికారులా, నేతలా తేల్చి చెప్పా లని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో గతంలో మిద్దె పైన హెూటల్ ఏర్పాటు చేస్తే స్లాబ్ దెబ్బతింటుందని అప్పట్లో హోటల్ మూయించారని, ఇప్పుడు అదే ప్రాంతంలో భారీ హెూటల్ కు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. 12 వార్డు యందు రెండు

పనులు మంజూరైన నేటి వరకు ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో అంతర్యమేమిటో చెప్పాలని కోరారు. నూనెపల్లిలో మంచినీటి పైపు లైన్ వేశారు కానీ ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ కృష్ణ మోహన్ సభ దృష్టికి తీసుకొని వచ్చారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపాలిటికి చెందిన 4.50 ఎకరాల భూమిలో కొందరు వ్యక్తులు ఈ స్థలం మాదేనంటూ బోర్డ్ ఏర్పాటు చేశారని మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని కౌన్సిలర్ మహబూబ్ బాషా కౌన్సిల్ దృష్టికి తీసుకొని వచ్చారు. అలాగే స్టేట్ బ్యాంక్ కాలనీలోని ఓ కళాశాల వద్ద రెండు ఎకరాల భూమిని కూడా కాపాడాలని కోరారు. నంద్యాల మున్సిపాలిటీకి సంభందించిన భూములను గుర్తించి చుట్టూ కంచెవేయలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఛైర్మెన్ మాబున్నిసా ఆదేశించారు. అనంతరం కౌన్సిలర్లు కొత్త సంవత్సరం శుభ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

నేడు చల్లా రామకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర -అవుకు : కృషి పండిట్ అవార్డు గ్రహీత, నిస్వార్థ రాజకీయ

దూరందరుడు, రైతు బాంధవుడు స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలకు శాసనసభ్యుడుగా ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి జిల్లాలోనే కాక రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఎందరో యువ రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడుగా నిలిచారని, కోవెలకుంట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనదేనని అన్నారు. ఆయన 2021 వ సంవత్సరం జనవరి 1వ తేదీన మరణించారని ఆయన రెండో వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇష్టమైన ఫామ్ హౌస్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు సంప్రదాయ బద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.

అభివృద్దే మా ధ్యేయం

విశాలాంధ్ర - డోన్ : అభివృద్దే మా ధ్యేయమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని ఆయన స్వగృహం నుంచి ఇండోర్ స్టేడియం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం రెండు కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఇండోర్ స్టేడియంలో ఆయన షటిల్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తానన్నారు. డోన్ నియోజకవర్గాన్ని ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గతంలో పాలించిన పాలకులు అభివృద్ధి మరిచి కేవలం అధికారాన్ని మాత్రమే ఉపయోగించుకున్నారని విమర్శించారు. గతాన్ని ప్రస్తుతాన్ని ప్రజలు గమనించాలన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజేష్, కాంట్రాక్టర్ బండి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మద్దూరు మెట్ట సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు కారు డివైడర్ను ఢీకొంది. ఈ ఘటనలో కారులో ఉన్న ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. స్థానికుల వివరాల మేరకు ఏపీ 04 ఏఆర్ 3838 నంబరుగల కారులో ఓ కుటుంబం కడప నుంచి మంత్రాలయంకు ప్రయాణం చేపట్టారు. మద్దూరు మెట్ట వద్దకు చేరుకోగానే ప్రమాదవశాత్తు కారు రహదారికి ఒకవైపు ఉండే డివైడర్ను ఢీకొంది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది. కారు ఇంజిన్ భాగం పూర్తిగా దెబ్బతింది.

టిటిడి ఈఓ కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నేతలు

విశాలాంధ్ర-నంద్యాల : టిటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి ఆకస్మిక మృతి దశదినకర్మ దిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ హాజరయ్యారు. శనివారం జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో మంత్రి ఆయన స్వగృహానికి వెళ్లి టిటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డిని మరోసారి కలిసి ఓదార్చారు. ఆకస్మిక మృతికి గురైన చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మంత్రి నివాళులర్పించారు. అలాగే జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీలు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఇసాక్ భాష, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, వ్యవసాయ

శాఖ ప్రధాన సలహాదారుడు తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యం.టి.కృష్ణ బాబు,విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తదితరులు కూడ టీటిడి ఈఓ ఏవి.ధర్మారెడ్డిని కలిసి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంతాప సభ వద్ద చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు.

వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పకృతి వ్యవసాయంపై రైతులకు అవశ్యకత

ఎంతో అవసరమని ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని అల్వాల కళ్యాణ మండపంలో రైతులతో వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కృషి విజ్ఞాన కేంద్రం, యాగంటిపల్లి , ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ప్రస్తుత తరుణం లొ, ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత గురించి రైతులకు తెలిపారు. అలాగే బహుళ పంటల విధానం పాటించి సంవత్సరం పొడవున నేల పంటలతో కప్పివుంచడం, వంటి విధానాలతో కనీసం మన ఇంటికి సరిపడైనా ప్రకృతి సేద్యం తో పండించాలన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన దిగుబడులకు గిట్టుబాటు ధరలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, బాలరాజు సుధాకర్ నరేంద్ర రెడ్డి, ఈ రవి గౌడ్ కే వి కే శాస్త్రవేత్త, మరియు రైతులు పాల్గొన్నారు.

.అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని గౌడ్ సెంటర్లో అయ్యప్ప స్వామిని

అనుచిత వ్యాఖ్యలు దూషించిన బైడి నరేష్, రాజేష్ లను వెంటనే అరెస్టు చేయాలని ఆత్మకూరు అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా చేయడం జరిగింది. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మతాల మధ్య గొడవలు సృష్టించే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మూడు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఐ రమేష్ రెడ్డికి అయ్యప్ప భక్తుల బృందం శనివారం ఫిర్యాదు చేశారు. హిందూ దేవుళ్ళ పై బైరి నరేష్ బృందం అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని వారిపై కేసు నమోదు చేసే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం అందరికీ మత స్వేచ్ఛ కల్పించిందని, అయితే కొందరు హిందూ ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దూషిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి వారిపై చర్యలు తీసుకోకపోవడం సబబు కాదన్నారు.

కొత్త సంవత్సరం వేడుకలలో హద్దులు మీరితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : న్యూఇయర్ వేడుకల్లో కరోనా నిబంధనలు పాటించాల్సిందేనని నందికొట్కూరు రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి శనివారం తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ. నందికొట్కూరు రూరల్ పరిధిలో నూతన సంవత్సరం వేడుకోలను గ్రామాలలో ఓకే చోట ఐదుగురికి మించి గుమికూడకూడదని, రోడ్లపై కేక్ కట్టింగ్స్ కు అనుమతి లేదని తెలిపారు. పబ్, రెస్టారెంట్ పార్టీలకు అనుమతి తప్పనిసరి అని, రోడ్లపై భారీ శబ్దాలతో డీజేలకు అనుమతి లేదని అన్నారు.నూతన



సంవత్సర వేడుకల దృష్ట్యా, 31-12-2022 రాత్రి ప్రజలంతా ఈ క్రింది సూచనలు పాటించవలెను పేర్కొన్నారు. రాత్రి జాతీయ రహదారులపై, స్థానిక రోడ్లపై నూతన సంవత్సర వేడుకలు అనుమతించబడవు మరియు ప్రజా రహదారులు, అన్ని ప్రమాదాలకు గురయ్యే సున్నిత ప్రాంతాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసి, ట్రాఫిక్ను క్రమబద్ధీకరించడం జరిగిందని తెలిపారు. ఫైర్ క్రాకర్స్ కాల్చడాన్ని ఖచ్చితంగా నిషేధించామని మద్యం మత్తులో మరియు సైలెన్సర్లు లేకుండా వాహనాలు నడపరాదనారు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంద నీ మద్యం త్రాగి వాహనాలను నడిపే వారిని బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ ద్వారా గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామ నీ తెలిపారు.,రోడ్లపై యువత మద్యం బాటిళ్లు బీర్లు త్రాగుతూ వీధుల్లో నడుస్తూ బైక్స్ పై తిరుగుతూ ఆడవాళ్లపై బాలికలపై టీజింగ్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గుంపులుగుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో న్యూ ఇయర్ వేడుకల నిబంధనలపై ఎస్సై రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆటో మైకు ద్వారా శనివారం ప్రచారం నిర్వహించారు.నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తెలిపారు. రహదారులపై కేకులు కట్ చేయడం, మద్యం సేవించడం, గుంపులుగా తిరగడం, సైలెన్సర్ లేకుండా వాహనాలు నడపడం తదితర చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజల భద్రతకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలందరూ ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని శాంతి భద్రతలకు సహకరించాలని ప్రచారం చేశారు.

యాగంటి సన్నిధిలో తెలంగాణ అడిషనల్ డీజి

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి ఉమామహేశ్వర స్వామిని శనివారం నాడు తెలంగాణ అడిషనల్ డిజి కొత్తకోట శ్రీనివాస రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయ పల్లిలో బాధిత

షేక్ అజరాకు వైయస్సార్ బీమా తక్షణ సహాయాన్ని ఎంపీడీవో సుబ్బరాజు శనివారం అందజేశారు. గ్రామం చెందిన షేక్ మాబుష శుక్రవారం రాత్రి మృతి చెందారు.అంత్రక్రియల నిమిత్తం తక్షణ సహాయం రూ.10 వేలను షేక్ అజరాకు వైకాపా గ్రామ నాయకులు చంద్రమోహన్ రెడ్డి తో కలిసి అందించారు. మిగిలిన బీమా మొత్తాన్ని అందిస్తామని అధికారులు తెలిపారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వెంకటేష్,డిజిటల్ అసిస్టెంట్ నాగార్జున,వాలంటీర్లు రమ్య దీప్తి తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బనగానపల్లె : బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు బనగానపల్లె

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నూ తన శుభాకాంక్షలు తెలిపారు. 2023వ సంవత్సరం రైతులకు,వ్యాపారస్తులకు,ఉద్యోగులకు,కాంట్రాక్టర్లకు శుభం జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నట్టు తెలిపారు. అలాగే జనవరి 1న నూతన సంవత్సర వేడుకలకు బనగానపల్లెలో ఉండడం లేదని టిడిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు గుర్తించి ఎవరు రావద్దని సూచించారు.

విశాలాంధ్ర - డోన్ రూరల్ : రాబోయే నూతన సంవత్సరం ప్రజలకు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు నివ్వాలని అంగన్వాడి ఉపాధ్యాయుని రాజేశ్వరి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం నందు శనివారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత ఏడాదిలో ప్రజలు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని తెలిపారు. అంతేకాకుండా ఎన్నో కొత్త ఆశలతో నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులతో కేకును కట్ చేయించారు. ఆరోగ్యశాఖ అధికారిని లక్ష్మి,గ్రామానికి చెందిన గర్భిణీ మహిళలు బాలింతలు ఇతరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లె : నంద్యాల జిల్లా ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు నంద్యాల జిల్లా (ఏపీజీఎస్) గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సిపిఐ జిల్లా నాయకుడు కాలింగి రాముడు, సిపిఎస్ సీనియర్స్ నాయకుడు సంజీవుడు,ఏఐటియుసి శివ బాలకృష్ణ తెలిపారు.స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ2023 సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.

టిడిపి తోనే యువతకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - ప్యాపిలి : యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరావు అన్నారు. శనివారం చండపల్లె గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమస్యలు నెలకొన్నాయని ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రంలో పరిశ్రమలు లేక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్న రాష్ట్రానికి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు.జనవరి 27న నారా లోకేష్ చేపట్టనున్న యువ గళం పాదయాత్రను టిడిపి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతురాజు రవికుమార్, రవి ,గిరి యాదవ్, గొల్ల రామ్మోహన్, నాగేంద్ర, మధు, శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులు 2023 నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. తెలుగుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రతాప్, కస్బా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఆనందాన్ని పంచుకున్నారు.రెండు పాఠశాలల ఉపాధ్యాయులు జి.ఓబులరెడ్డి,ఏవీఎస్ శర్మ,షరీఫ్,శ్రావణి,మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యశాల అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ పి

హెచ్సీ బైర్లూటి నీ పర్యవేక్షించుటకు వచ్చి ఉన్నారు అప్పుడు కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను పర్మినెంట్ కొరకు ఈసీ భాస్కర్ ప్రిన్సిపల్ సెక్రటరీని అడగడం జరిగింది. వారు క్యాబినెట్ మినిస్టర్ వారు ఏ నిర్ణయం తీసుకుంటారో దానికి కట్టుబడి ఉంటామన్నారు. 143 జీవోలో మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్స్ మేల్ వారిని నియమిస్తున్నారా అని కల్లూరి పెద్ద మస్తానయ్య కేంద్ర అధ్యక్షులు ఎంప్లాయర్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు అడగగా హెల్త్ సూపర్వైజర్స్ ఆడ మగ ఇద్దరినీ పీహెచ్ సి లలో రీ డిప్లమెంట్లో ఉంచుతాము అన్నారు. డాక్టర్ కాంతారావు నాయక్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లికార్జున రెడ్డిలు చాలా రోజులు నుండి సి ఏ ఎస్ నుండి డిప్యూటీ సిఎస్ గా ప్రమోషన్లు రాలేదు వాటిని త్వరగా జరిపించాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సార్ డిసిహెచ్ఎస్, డాక్టర్ ప్రభావతి డాక్టర్ సునీత,డాక్టర్ సుధాకర్,డాక్టర్పవన్కుమార్, డాక్టర్ గోపాల్,డాక్టర్లులతోపాటు సిహెచ్ఓఎంమోహన్,హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ రవణమ్మ,జూనియర్ అసిస్టెంట్ బైర్లూటి పీహెచ్సీ ఫార్మసిస్ట్ నర్సింగ్ ఆఫీసర్లు ల్యాబ్ టెక్నీషియన్ ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

సంక్షేమ మే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-వెలుగోడు : ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ము కోసం

పనిచేస్తుందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు.పట్టణంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల కు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, జగన్ ను మళ్ళీ ఆశీర్వదించాలని అన్నారు.అంచె లక్ష్మిదేవి అనే నిరుపేద మహిళ కు, తన భర్త ప్రమాదానికి గురికాగా ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించారు. ఎన్టీఆర్ తెలుగు గంగ రిజర్వాయర్ లో బెస్త సంఘము ఆధ్వర్యంలో చేప పిల్లల ను ఎమ్మెల్యే విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపిపి లాలం రమేష్, సర్పంచ్ జైపాల్, వైసీపీ నాయకులు అంబాల ప్రభాకర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి , షంషీసిర్, రైతు సంఘము అధ్యక్షుడు తెలుగు రమణ, మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ఎంఆర్సి భవన ఆవరణంలో యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్,డైరీ లను ఎంఈఓ అనురాధ శనివారం ఆవిష్కరించారు.యూటిఎఫ్ మండల అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే వరకు యూటిఎఫ్ పోరాడుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఆర్థిక కార్యదర్శిబెన్నయ్య,మదన్,గోపాల్,శంకర్,నాగరాజు,సూర్యబాబులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 01, జనవరి 2023

ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లాలి

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నవరత్న పథకాలు అనేక సంక్షేమ

పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడానికి పత్రికలు సహకరించాలని మండల వైకాపా కన్వీనర్ ఎం షఫీ ఉల్లా కోరారు. శనివారం హొళగుంద ఎండిఓ కార్యాలయ ఆవరణంలో విశాలాంధ్ర 2023వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా ,సర్పంచ్ రంగమ్మ తనయుడు పంపాపతి ,మండల అడ్వైజర్ కమిటీ సభ్యుడు కుమారస్వామి ,ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షుడు రంగన్న ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ ,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ ,ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గాదెలింగ ,సీనియర్ వైకాపా నాయకులు అనుమప్ప ,చాకలి లక్ష్మన్న ,మృత్యుంజయ మేలిగిరి ,చిన్న హ్యా ట సర్పంచ్ డి.ఎస్.హే సానుల్లా విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు పల్లి ఈరన్న శాలి షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిఎస్ నూర్ రాజన్న మంగన్న చిన్న హ్యాట సర్పంచ్ డిఎస్ ఏసానుల్లా మండల టిఆర్ఎస్ సంఘం అధ్యక్షుడు మల్లయ్యతదితరులు పాల్గొన్నారు

కొర్ర, మొక్కజొన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చింతమానుపల్లె గ్రామాల్లో రైతులు వేసిన కొర్ర పంటలను మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ పరిశీలించారు. శనివారం సి.బెళగల్, చింతమానుపల్లె గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించి మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తీసుకునే రైతులతో వేలిముద్రలు వేయించి ఇవ్వాలి అని ఆయన సూచించారు. అనంతరం సి, బెలగల్ గ్రామంలో వేసిన మొక్కజొన్న, కొర్ర పంటలను ఆయన పరిశీలించి ఈ పంటలు వేసిన రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా చేయించుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది హిమబిందు, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్‌లో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్‌టియు డైరీ, క్యాలెండర్, స్టిక్కరులను జిల్లా పరిషత్ చైర్మన్ వై పాపి రెడ్డి మరియు జిల్లా పరిషత్ సీఈవో జి నాసరరెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.

గోకారి, టి.కె. జనార్ధన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎస్టియు డైరీ,కాలమని ఎంతో ఆకర్షణీయంగా ఉందని, డైరీ, జీఓల పుస్తకం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలియజేశారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులు అందరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదాసిర అహ్మద్, సీనియర్ నాయకులు గోవిందు, నాగరాజు, శేఖర్, వెంకట రాముడు, శివ నాగిరెడ్డి, రహీం, పవిత్రం, మురళి, గుప్తా, భాస్కర్, హనుమంత రెడ్డి, ఇస్మాయిల్, రాముడు, సురేష్ ,సుదీర్, హనుమంతు, నారాయణ, ప్రసాదు, వేణుగోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన పింఛన్లను ఇవ్వాలి

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఆయా గ్రామాలలో అర్హులైనటువంటి వారికి తొలగించినటువంటి పింఛన్లను తిరిగి పునరుద్యోగించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డివిజన్ భాస్కర్ యాదవ్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ అర్హులైనటువంటి వారికి పింఛన్లు ఇవాలని అలాగే గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు మంజూరు కావడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వారు అన్నారు. అలాగే రైతులకు కూడా నష్టపరిహారం అందలేదని అన్నారు. అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి కూడా పింఛన్ నష్టపరిహారం బిల్లు మంజూరు చేయాలని లేని పక్షంలో కలెక్టర్ వినతిపత్రం అందజేశానని వాళ్ళు తెలియజేశారు.

సీనియర్ జర్నలిస్టుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పత్తికొండ : సీనియర్ జర్నలిస్ట్ మురళీధర్ ను పత్తికొండ పాత్రికేయులు మండల పరిషత్ సమావేశం భవనంలో శనివారం ఘనంగా

సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ పత్తికొండలో మురళీధర్(స్వామి) 45 సంవత్సరాలుగా, సుదీర్ఘకాలం ఈనాడు పత్రికలో పనిచేస్తూ తోటి పాత్రికేయ మిత్రులతో కలివిడిగా ఉంటూ, అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజల ఆధారాభిమానాలు పొందుతూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని పత్రికా రంగానికి విరామం ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈనాడు స్వామిని పాత్రికేయ మిత్రులు పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మల్లయ్య, రంగన్న, కృష్ణ, రంగస్వామి, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఇర్ఫాన్, పక్కీరప్ప, సురేష్, మధుబాబు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని కళ్యాణ మండపం నందు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని 18 గ్రామ సచివాలయాల పార్టీ కన్వీనర్లకు, వాలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పథకాలను అందించడంలో వాలంటీర్ల పాత్ర అమోఘమైనదని తెలిపారు. 18 సచివాలయాలకు సంబంధించి 54 పార్టీ కన్వీనర్లను నియమించడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. నాయకులు నిరుత్సాహం చెందవద్దని, జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు తమ వంతు కృషి

చెయ్యాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యులు రాజేశ్వరి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, వైస్ ఎంపీపీలు పరమేష్, ఇర్ఫాన్ దేశాయ్, కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్, నాయకులు రవిచంద్రా రెడ్డి, శివరామరెడ్డి, గజేంద్ర రెడ్డి, విజయేంద్ర రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకన్న, భీమ్ శేన్ రావ్ ఖౌశిక్, తిక్కన్న, ముక్కరన్న, అర్లప్ప, సర్పంచులు రామాంజనేయులు, పల్లవి, చంద్రకళ, ఇస్మాయిల్, నాగరాజు, హనుమంతు, దస్తగిరి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశులు, మల్లేష్, ఆయా గ్రామాల పార్టీ కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సిపిఐకి స్పందించిన భారత్ గ్యాస్ యాజమాన్యం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో

ముక్కరన్న అనే వ్యక్తి గ్యాస్ లీకయి గాయపడడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకొన్న సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ భారత్ గ్యాస్ యాజమాన్యానికి తెలిపారు. ఇందుకు స్పందించిన యాజమాన్యం ముక్కరన్నకు 5వేల రూపాయలు నగదును, నిత్యావసర సరుకులను ఇవ్వడంతో పాటు ఆసుపత్రి ఖర్చులు కూడా భరించడం జరిగిందని వారు తెలిపారు. గ్యాస్ వినియోగించే వినియోగ దారులు ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే యాజమాన్యానికి తెలపాలని కోరారు. భాధితునికి సహాయం అందజేసిన భారత్ గ్యాస్ నిర్వాహకులు మాధురి, లక్ష్మన్నలకు మరియు సిబ్బంది ఈరన్న, రంగారెడ్డి, శివ, ఆనందు, బాలుకు సిపిఐ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం గోడౌన్ మంజూరు

విశాలాంధ్ర - కృష్ణగిరి : రైతు ఉత్పత్తిదారుల సంఘం గోడౌన్ నిర్మించేందుకు మంజూరైనట్లు మండల అధ్యక్షులు వెంకట రామిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి మోడల్ స్కూల్ సమీపంలో గోడౌన్ నిర్మాణం కొరకు

భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోడౌన్ అంటే రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులు పండించిన పంటలను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. గోడౌన్ నిర్మాణం కొరకు 15లక్షల మంజూరు అయిందని ఆయన తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సభ్యుల షేర్ మూలధనం 3లక్షల 75వేల మిగిలినవి సబ్సిడీ ద్వారా నిర్మాణం జరుగు తుందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యులుగా చేరి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రామాంజనేయులు, తాసిల్దార్ పురుషోత్తం ఎంపీడీవో మోహన్ కుమార్, ఏరియా కోఆర్డినేటర్ రామాంజనేయులు, ఎఫ్‌పిఓ చైర్మన్ వెంకట రాముడు, ఏపిఎం దాసన్న, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సరోజమ్మ, హార్టికల్చర్ మండల కోఆర్డినేటర్ విజయలక్ష్మి, న్యాయవాది మహేశ్వర్ రెడ్డి, వెలుగు సీసీలు ఎల్లప్ప, రైతులు నారాయణ, తెలుగు వెంకటేష్ సుభాష్ ,జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను కుక్కలు తగిలిన ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - దేవనకొండ : పని నిమిత్తం బైక్ పై వెళ్తుంటే కుక్కలు బైక్‌ని తగలడంతో ప్రమాదంలో వ్యక్తి మృతి చెందడం జరిగింది.మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామానికి చెందిన ఒంటెల. చందన్న (40) ఉదయం

పని ఉందంటూ దేవనకొండకు బయలుదేరాడు.గ్రామం నుండి కిలోమీటరున్నర వెళ్ళాక కుక్కలు వేగంగా వచ్చి బైక్‌లోకి దురడంతో అదుపుతప్పి చందన్న రోడ్డుపై పడటంతో తల పగిలి తీవ్రరక్తస్రావం కావడం జరిగింది.కొనఊపిరితో ఉన్న చందన్నను కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకోసం పత్తికొండకు తరలించారు. మృతునికి భార్య,ఇద్దరు కుతూర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మంచిగా మెలిగే సందన్న మృతివాతపడటంతో గ్రామంలో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం

లో రూరల్ డెవల ప్మెంట్ వారి ఆధ్వర్యంలో పేద కుటుంబంలో చదివే పిల్లల కు నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ శ్రీ మొగతాల్ అరుణ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతు అనంతపురం ఆర్‌డిటి సంస్థ అధినేత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు స్పయిన్ దేశం నుండి మన భారత దేశంలో మన ఆంధ్రప్రదేశ్ లో ని రాయలసీమ ప్రాంతం చాలా పేదరిక లో ఉంది అని గ్రహించి మెదటి గా అనంతపురం లో ని బత్తలపల్లి లో స్థాపించి ఈరోజు రాయలసీమ పలు ప్రాంతాలలో పేద పిల్లలకు సహాయం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు వారికీ ఇవే నా ధన్యవాదములు అని తెలిపారు. తన తనయుడు మనోజ్ ఫెర్రర్ కూడా ఈ సంస్థ ను తన తండ్రి అడుగు జాడలో నడిపిస్తూ ఉన్నందుకు వారికీ కూడా ధన్యవాదములు తెలిపారు. అదేవిదంగా పత్తికొండ ఏ టి యల్ వారి కు కూడా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెర్నేకల్ ఆర్ డి టి సభ్యులు నరసప్ప,మాదన్న,నాగన్న, సంపత్, ఆనందమ్మ, మునెమ్మ, ఎల్లమ్మ, మరియు గ్రామ ప్రజలు పాలుగున్నారు.

అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : హిందూ దేవి దేవతల గురించి అయ్యప్ప స్వామి పుట్టుక గురించి తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా కొడంగల్ నందు అంబేద్కరిస్టులు నిర్వహించుకున్న బహిరంగ సభలో నాస్తికులమని బైరి నరేష్ అనే ఒక బృందం హిందూ దేవి దేవతల గురించి పురాణ ఇతిహాసాల గురించి వాటి నైతికతను ప్రాముఖ్యతలను అగౌర పరిచేవిధంగా కించపరచడాన్ని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శపివానం నిరసన తెలియచేశారు. ఈ విషయాన్ని ఖండిస్తూ కర్నూలు అయ్యప్ప భక్తులు, అఖిల భారతీయ అయ్యప్ప ప్రచరదీక్ష సమితి ,విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ,అధ్వర్యంలో లో భాస్కర్ నగర్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి రాజ్ విహార్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ చేరుకొని గేటు ముందు బైరి నరేష్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు బైరి నరేష్ పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు నగరంలోని నాలుగు పట్టణ పోలీస్ స్టేషన్ లల్లో ఫిర్యాదు లు అందచేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు కగ్గొలు హరీష్‌బాబు, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ తుముకుంట ప్రతాప్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు గోరంట్ల రమణ, టిని మద్దిలేటి, నాగరాజు, శివప్రసాద్,సుబ్రమణ్యం, భార్గవ్, సుధాకర్ గురు స్వామీ, శంకరప్ప, జయాశేకర్, బాబు స్వామి, ధర్మ గౌడ్,భూషణ్అయ్యప్పఆలయకమిటీ సభ్యులుమహేష్,గరుస్వాములు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ లో భజరంగ్ధళ్ జిల్లా కన్వీనర్ రాజేష్ పాలేగార్ మరియు అయ్యప్ప స్వామి భక్త బృంధం సభ్యులు అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్తిక సంఘం అధ్యక్షుడు బైరి నరేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు. ఈ

సందర్భంగా రాజేష్ పాలేగార్ మాట్లాడుతూ చట్టాలు కేవలం హిందువు ల మనోభావాలు దెబ్బ తినే విధంగా నరేష్ లాంటి అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర కులాల వారిని రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న ఇలాంటి వారు దేశానికి ప్రమాదమని ఇలాంటి వ్యక్తులను సమాజం నుండి బహిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్త బృంధం సభ్యులు, మాజీ కౌన్సిలర్ చరణ్ కుమార్ మరియు గిరిబాబు, హరి, మఠం మల్లి, సన్నప్ప, విశ్వహిందూ పరిషత్ ఖండ ప్రముఖ్ దాసరి మద్దిలేటి మొదలగునవారు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో పనిచేస్తున్న

కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మోడల్ స్కూల్ హాస్టల్ ల ల్లో పనిచేస్తున్న కార్మికులను కాంట్రాక్ట్ పరిధిలోకి తీసుకొని వచ్చి జగనన్న గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచి కార్మికుల వేతనాలు పెంపుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు శనివారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న గోరుముద్ద పథకానికి పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెచార్జీలు పెంపుదల చేసి కార్మికుల విధానాలు పెంచాలని వారు కోరారు. మోడల్ స్కూల్ హాస్టలలో వర్కర్స్ 24 ఇంటు సెవెన్ తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారికి పనిగంటల విధానం కల్పించాలన్నారు. అదేవిధంగా వారిని కాంట్రాక్టు విధానం లోకి మార్చి, వేతనాలు పెంపుదల చేయాలని వారు కోరారు.

పారిశుద్ధ్య లోపం తాండవిస్తోంది

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రెండవ ముంబైగా పేరుగాంచిన ఆదోని పట్టణంలో మునిసిపల్ అధికారుల వైఫల్యంతో పారిశుద్ధ్యం లోపించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నీలకంఠప్ప,కార్యనిర్వాహక

అధ్యక్షుడు దిలీప్ దోక అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో వారు మాట్లాడారు. ప్రపంచాన్ని గజగజ మణికించిన కరోనా మహమ్మారి కుదుటపడే సమయాన, కొత్త వేరియంట్లు రావడంతో ప్రజల్లో ఆందోళన మొదలైందన్నారు. మునిసిపాలిటీ అధికారుల పనితీరుపై ప్రజలు చర్చనీయాంశంగా మాట్లాడుకునేటటువంటి లోపాన్ని ప్రభుత్వం సరిచేయాలని వ్యాఖ్యానించారు. కరోనా మహమ్మారి నుంచి కాపాడుకునేందుకు పారిశుద్ధ్యం మరో భాగమని తెలియజేశారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ కార్యాల సమీపాన చెత్తకుండీ రోజురోజుకు మరింతగా వ్యర్థ పదార్థాలతో పేరుకుపోయిందని చల్లా చదరం పడి ఉందని వాహనదారులు రాకపోకలతో ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. మునిసిపల్ కమిషనర్ చొరవ చూపి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టి స్వచ్ఛ ఆదోనిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో మారుతి రావు,సాయినాథ్,దేవిశెట్టి వీరేష్,నిసార్అహ్మద్, మాణిక్యరాజు,జయరాం, హుస్సేన్ భాష,రాము తదితరులు ఉన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసేదే విశాలాంధ్ర

విశాలాంధ్ర - చిప్పగిరి : నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లే

పత్రిక విశాలాంధ్ర అని చిప్పగిరి జడ్పిటిసి సభ్యులు వీరుపాక్షి అన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి లోని ఆయన స్వగృహం నందు విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్లను చిప్పగిరి జెడ్పిటి సభ్యులు వీరుపాక్షి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ వాటి పరిష్కారానికి పత్రిక పుట్టినప్పటి నుండి పోరాడే పత్రిక విశాలాంధ్రనేని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల వాల్మీకి పోరాట సమితి అధ్యక్షులు లోకనాథ్, పెద్దయ్య, బాబు, పాల్గొన్నారు.

ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : వెల్దుర్తిలోని జర్నలిస్టు కాలనీలో వెలిసి ఉన్న వెంకటేశ్వర స్వామి వారికి ముక్కోటి వైకుంఠ ఆదర్శి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని జనవరి రెండో తేదీన ప్రత్యేక పూజలు ఉదయం శ్యామల వారికి అభిషేకం ఉదయం ఐదు గంటలకు ఉత్తరాల ద్వార దర్శనం

ఉదయం 10 గంటలకు స్వాములవారికి కళ్యాణం ఉదయం 12 గంటలకు భక్తులకు అల్పా హారం జరుగునని ఆలయ ప్రధాన కార్యదర్శి సుజల స్వామి తెలిపారు. కమిటీ సభ్యులు బొమ్మన నాగ సుదర్శన్ రెడ్డి వి గోపీనాథ్ నాయుడు చిరంజీవి మధు హనుమంతులు తెలిపారు.

ప్రభుత్వ స్థలం అక్రమణ

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని లింగదహళ్లిలో ప్రభుత్వ

స్థలంతో పాటు పశువుల నీటి తొట్టి ప్రజలు త్రాగునీరు అందించే నీటితోటిని ఇంటి యజమాని ఆక్రమించుకున్నాడని ప్రజలు శనివారం ఆరోపించారు .గతంలో ప్రభుత్వ స్థలంలో పశువుల ప్రజల నీటితో నిర్మించారని నీటి తోటి ద్వారా పశువులకు ప్రజలకు త్రాగునీరు అందేదని అన్నారు. నీటితోటీలను అక్రమ దారుడు ఆక్రమించుకోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆరోపించారు. పశువుల నీటి తొట్టిలో మురికి నీటి నీ వదిలి నీటిని కలుషితం చేశాడని వాపోయారు.ప్రజలు పూజించే జమ్మిచెట్టును కూడా ఆక్రమించుకున్నాడని భవిష్యత్తులో పూజలు చేయాలనా ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. గ్రామ సర్పంచ్ కు గ్రామ కార్యదర్శికి అది చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొన్నారు .సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చర్యలు అక్రమంగా నీటి తోటిలను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మండల నూతన ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కోకన్వీనర్ బడితల మారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

చాగలమర్రి మండల నూతన కన్వీనర్ నరసింహ, కోకన్వీనర్ 'గంగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలో మాదిగల సమస్యలపై ఎమ్మార్పీఎస్ నిత్యం పోరాటం చేస్తుందని వారు వివరించారు.'ఎమ్ఎస్పీ తాలుకా సమనర్వయకర్త ఓబులేసు, శిరువెళ్ల కన్వీనర్ హుసేన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్, సత్యనారాయణ, సంజీవ రాయుడు,ఎంఈఎఫ్ నాయకులు తిరుపతయ్య, గణ మద్దిలేటి, అంజయ్య, బుజ్జి పాల్గొన్నారు.

వేడుకలకు ఎటువంటి అనుమతి లేదు

విశాలాంధ్ర-సి.బెళగల్ : 2022 డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు ఎటువంటి అనుమతి లేదు అని సి బెళగల్ ఎస్సై ఏసి పీరయ్య తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి శనివారం రోజు రాత్రి ఎటువంటి వేడుకలకు అనుమతి లేదని అలాగే ప్రశాంతంగా మీ కుటుంబ సభ్యులతోనే ఇంట్లో ఉత్సవాలు చేసుకుని మీ భార్య పిల్లలతో హాయిగా గడపాలని ఆయన అన్నారు. అత్యుత్సాహంతో రాత్రి వేళల్లో మద్యం సేవించి రోడ్లమీదకు రావటం అలాగే రోడ్లమీద కేకులు కటింగ్ చేసి ఉత్సవాలు చేసుకోవడం అటువంటి వాటికి ఎటువంటి అనుమతి ఇవ్వడం లేదని కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీ కుటుంబ సభ్యులతోనే జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. అలా కాకుండా ఎవరైనా మద్యం సేవించి రాత్రి సమయాల్లో మోటారు సైకిళ్లతో రోడ్ల మీదికి వచ్చి ఎలాంటి చర్యలకు పాల్పడిన అటువంటి వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే మండల కేంద్రమైన సి.బెళగల్ తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకమైన నిఘా ఏర్పాటుతో పాటు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

జిల్లా స్థాయి గోల్డ్ మెడల్ విజేతకు ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని షిర్డీ సాయి హైస్కూల్ విద్యార్థి రామసుబ్బయ్య రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో జిల్లా స్థాయిలో బంగారు పతకాన్ని సాధించాడు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ కరస్పాండెంట్ సాయి ప్రభాకర్, ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అమిర్ భాష పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో రజతం, జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించిన పదవ తరగతి విద్యార్థి రామసుబ్బయ్యను మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీర్ భాష మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకొని రావాలనీ విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు.